Name : .............................................................................. Section : .............. Roll No : ...........................

C - 13

*Government*
Telugu Reader – 4

# HALF-YEARLY EXAMINATIONS
## (SUMMATIVE ASSESSMENT - II)

**Telugu**

**Class : 4** **Time : 2½ Hours**

***Syllabus***
Lessons : 1 – 13

School Stamp

| విద్యా ప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

**I. వినడం – ఆలోచించి చెప్పండి.**

**1. క్రింది చిత్రం చూడండి. దిగువన అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**



ప్రశ్నలు :

1) చిత్రం చూడండి. చిత్రంలో ఏమేమి ఉన్నాయి ? అవి ఎక్కడ ఉన్నాయి ? ఎందుకు ?

2) పులి, సింహం ఏమని మాట్లాడుకొంటున్నాయో ఊహించి చెప్పండి.

3) పక్షుల్ని, జంతువుల్ని అలా బంధించి ఉంచడం మంచిదేనా ? ఎందుకు ?

**2. క్రింది ప్రశ్నలకు ఆలోచించి జవాబులు చెప్పండి.**

1) చిలుకలాంటి పక్షులు మన ఇంట్లోకి రావాలంటే మీరైతే ఏం చేస్తారు ?

2) ఎలుకలను మీరు ఎక్కడెక్కడ చూస్తారు ? ఎలుకలు ఉండడం వల్ల మనకు లాభమా ? నష్టమా ?

3) మీరు జరుపుకొనే పండుగల పేర్లు చెప్పండి.

4) స్నేహితులంటే ఎలా ఉండాలో చెప్పండి ? నీ స్నేహితులతో నువ్వు ఎలా ఉంటావు ?

**II. ధారాళంగా చదవడం – అర్థం చేసుకొని చెప్పడం. వ్రాయడం.**

**1. క్రింది పద్యాలలో ఒక దానిని పూరించండి.**

అ) ఇమ్ముగ ..................... సుమతీ !

ఆ) సత్ప్రవర్తనంబు ..................... తెలుగుబాల !

**2. క్రింది పేరాను చదవండి. దీని ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

గజాననుడు గణాలకు అధిపతి అయినందువల్ల 'గణపతి' అని అంటారు. విశిష్టమైన నాయకుడైనందువల్ల 'వినాయకుడని' అంటారు. విఘ్నాలకు అధిపతి అయినందువల్ల 'విఘ్నేశ్వరుడ'ని అంటారు. బానవంటి పెద్ద పొట్టకలిగినందువల్ల 'లంబోదరుడ'ని అంటారు. వినాయక చవితి పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటున్నాం. మన తరవాత తరాలవారు కూడా ఈ పండుగను జరుపుకొనేలా మనం మన పర్యావరణాన్ని కాపాడుకోవాలి. వినాయకుని విగ్రహాల తయారీలో వాడే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు నిమజ్జనం చేసినప్పుడు నీటిలో కలువడం వల్ల జలకాలుష్యం సంభవిస్తుంది. ఎన్నో జలచరాలు చనిపోతున్నాయి. అందువల్ల బంకమట్టితో, ప్రకృతి సిద్ధమైన రంగులను వాడుతూ వినాయకుని విగ్రహాలను తయారుచేయాలి. ఈ పండుగ ప్రకృతినీ, దేవుణ్ణీ అనుసంధానం చేస్తుంది. అందుకనే ఈ పండగతోపాటు ప్రకృతికి ప్రాధాన్యమిద్దాం. ఆనందంగా పండుగ జరుపుకొని పర్యావరణాన్ని రక్షిద్దాం.

1) గణేశుణ్ణి గణపతి అంటారు. ఎందుకంటే ........................................
2) వినాయకుని విగ్రహాల తయారీలో బంకమట్టినే వాడాలి. ఎందుకంటే.....
3) గణేశుణ్ణి విఘ్నేశ్వరుడని ఎందుకంటారంటే.............
4) గణేశుణ్ణి లంబోదరుడు అని అంటారు. ఎందుకంటే .....................
5) వినాయకచవితి మతసామరస్యానికి ప్రతీక. ఎందుకంటే ..........

**3. క్రింది పదాలు చదవండి. అవి వేటి గురించి చెబుతున్నామో వ్రాయండి.**

1) పల్లెకే అందం – ____________________
2) నెమరువేస్తాయి – ____________________
3) ముక్కు చిత్రంగా ఉంది – ____________________
4) దోరగా పండిన – ____________________
5) రాగాలు తీస్తాయి – ____________________

**4. 'వర్షాలు' అనే పాఠం ఆధారంగా కవి వేటిని వేటితో పోల్చారో జతపరచండి.**

| | |
|---|---|
| కోడెనాగులు | గేదెలు |
| గండ శిలలు | ఛత్రపతి |
| పచ్చిక | పారే తోగులు |
| కాపు | ఉరికే వాగులు |
| క్షీరధారలు | కోక |

**III. ఆలోచించి సొంతమాటల్లో వ్రాయడం. (స్వీయరచన)**

**1. క్రింది లఘు ప్రశ్నలలో మూడింటికి జవాబులు వ్రాయండి.**

1) ఎలుక ఇంట్లో పిల్లికి ఏమేమి కనిపించాయి ?
2) గొప్పలు ఎందుకు చెప్పుకోకూడదు ?
3) శిష్యులు చేసిన తెలివితక్కువ పని ఏమిటి ?
4) వర్షం పడినపుడు మీరేమి చేస్తారు ?
5) ఉంగరం పరీక్షలో తిమ్మరుసు నెగ్గిన తరువాత మహారాజు తిమ్మరుసును ఉద్దేశించి ఏమన్నాడు ?
6) వినాయకుని విగ్రహాలను మట్టితోనే ఎందుకు చేయాలి ?

**2. క్రింది వ్యాసరూప ప్రశ్నలలో రెండింటికి జవాబులు వ్రాయండి.**

1) 'చిలుక సందేశం' గేయ సారాంశం వ్రాయండి.

2) మంచివాళ్ళతో స్నేహం ఎందుకు చేయాలి ?

3) తిమ్మరుసు ఎలాంటివాడు ? వివరించండి.

4) 'వర్షాలు' అనే గేయ సారాంశం వ్రాయండి.

**IV. పదజాలం.**

**1. క్రింది గళ్లలోని అక్షరాలలో కొన్ని పక్షుల పేర్లు దాగి ఉన్నాయి. వాటిని గుర్తించి వ్రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| పా | కి | గ | ట్ట | చి |
| మ | ఈ | వు | కా | ల |
| ద్ద | లి | రా | పి | చ్చు |
| కో | ము | పెం | న్ | గ్వి |
| లు | క | నె | రం | డి |

1) ______ 2) ______

3) ______ 4) ______

5) ______ 6) ______

7) ______ 8) ______

**2. క్రింద గీత గీసిన పదాలను చూడండి. వాక్యాలను చదివి వాటి సరైన అర్థాలను గుర్తించండి.**

**1) మా ఇంట్లో బొద్దింకలు కొల్లలుగా ఉన్నాయి.** ( )

అ) తక్కువ ఆ) ఎక్కువ ఇ) కొద్దిగా

**2) ఎలుక ముందు, పిల్లి వెనక ఏగుచున్నవి.** ( )

అ) ఆడుతున్నాయి ఆ) పాడుతున్నాయి ఇ) వెళుతున్నాయి

**3) తుదకు ఆ కథ సుఖాంతం అయింది.** ( )

అ) చివరకు ఆ) ప్రారంభంలో ఇ) మధ్యలో

**3. క్రింది వాక్యాల్లోని గీత గీసిన పదాలకు అదే అర్థం వచ్చే పదాలు వ్రాసి, ఆ వాక్యాలు తిరిగి వ్రాయండి.**

1) సత్ప్రవర్తన వల్ల మంచి పేరు వస్తుంది.

జ. ______

2) గాంధీజీ ఘనత పొందిన నాయకుడు.

జ. ______

3) మంచి చిత్తం ఉన్నవారికి అంతా మంచే కలుగుతుంది.

జ. ______

**V. సృజనాత్మకత.**

**1. క్రింది వానిలో ఒకదానికి జవాబు వ్రాయండి.**

1) రామచిలుక బొమ్మను గీసి, రంగులు వేయండి. చిలుకను గురించి ఆసక్తి కలిగేలా రెండు వాక్యాలు వ్రాయండి.

2) 'ఆణిముత్యాలు' అనే పాఠంలోని పద్యాల భావాలు ఆధారంగా సూక్తులు, నినాదాలు వ్రాయండి.

3) ప్లాస్టిక్ సంచుల్లాగే పక్షులు కలలో కనిపించి ప్రజ్ఞతో మాట్లాడాయి. గతంలో ఐతే వాటిపట్ల అందరూ ప్రేమగా ఉండేవారని, ఇప్పుడెవరూ పట్టించుకోవడంలేదని వాటి గోడును చెప్పుకున్నాయి. ఆ పక్షులు ప్రజ్ఞతో ఏమి మాట్లాడి ఉంటాయో ప్రజ్ఞకు, పక్షులకు మధ్య సంభాషణను ఊహించి వ్రాయండి.

**VI. ప్రశంస.**

**1. క్రింది వానిలో ఒకదానికి జవాబు వ్రాయండి.**

1) పద్యాల పోటీలో నీ మిత్రులు గెలిస్తే ఎలా అభినందిస్తావు ?

2) ఇర్ఫాన్ ఇంట్లో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రక్షిత్ వెళ్ళాడు. అతన్ని చాలా ప్రేమగా పలకరించి పండ్లు, హలీం, మిఠాయిలు అన్నీ పెట్టారు. రక్షిత్ ఇర్ఫాన్‌కు కృతజ్ఞతలు చెప్పాడు. మరుసటి రోజు ఈ విషయం బడిలో మిగతా మిత్రులకు చెప్పాడు. రక్షిత్ ఏం చెప్పి ఉంటాడో ఆలోచించి చెప్పండి.

3) పరమానందయ్య గారి శిష్యులు చాలా అమాయకులు కదా ! మరి ఇటువంటి అమాయకులు మనకు ఎదురైతే వారి పట్ల మనం ఎలా ప్రవర్తించాలో చెప్పండి.

**VII. భాషాజ్ఞానం.**

**1. క్రింది వాక్యాలు చదవండి. ఏ కాలంలో ఉన్నవో వ్రాయండి.**

1) గీత సినిమా చూసింది. ________________

2) రవి రేపు హైదరాబాద్ వెళతాడు. ________________

3) సౌమ్య పాఠం చదువుతున్నది. ________________

**2. బ్రాకెట్లలో గల ప్రశ్నార్థక పదాలు చదవండి. వీటి ఆధారంగా క్రింది వాక్యాలను ప్రశ్నార్థక వాక్యాలుగా వ్రాయండి. (ఎవరు, ఏమి, ఎక్కడ)**

1) అవ్వ శిష్యులకు సూది ఇచ్చింది. జ. ______________________________

2) గురువుగారి దగ్గరకు రాజభటులు వచ్చారు. జ. ______________________________

3) ప్రజ్ఞ సంచులను చెత్తబుట్టలోకి పారవేసింది. జ. ______________________________

**3. క్రింది వాక్యాలు చదవండి. క్రియా పదాలను సరైన పట్టికలో వ్రాయండి.**

1) ఇక్బాల్ బంతి ఆట ఆడుతున్నాడు.

2) సంయుక్త పాట పాడింది.

3) అమ్మ రేపు కొత్తబట్టలు కొనితెస్తుంది.

4) కోతి కొబ్బరిచెట్టు ఎక్కుతూ ఉంది.

5) బడి నుంచి పిల్లలు విహారయాత్రకు వెళ్ళారు.

6) సక్కుబాయి వచ్చే ఆదివారం చిత్తూరు వెళుతుంది.

| జరిగిన పని | జరుగుతున్న పని | జరగబోయే పని |
|---|---|---|
| | | |

**4. క్రింది పట్టిక ఆధారంగా వాక్యాలు వ్రాయండి. అవి ఏ కాలానికి చెందినవో వ్రాయండి.**

| | | |
|---|---|---|
| శ్రీధర్ | బజారుకి | వెళ్ళింది |
| స్వాతి | సర్కస్‌కి | వెళ్ళాడు |
| అతడు | ఊరికి | వెళ్తాడు |
| ఆమె | సినిమాకి | వెళ్తుంది |
| అభిరాం | హైదరాబాద్ | వెళ్తున్నాడు |
| సలీమా | బడికి | వెళ్తున్నది |

★★★